RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

**మంచిమాట**

కుళ్ళిన పండ్ల మధ్య మంచి పండును ఉంచితే అది కూడా చెడిపోతుంది. చుట్టూ చెడ్డ మనుషులు ఉంటే మనిషి పరిస్థితి కూడా అంతే.

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 267

శుక్రవారం, సెప్టెంబర్ 11, 2026 , పేజీలు - 4 వెల : 2/-

# అసెంబ్లీ ఘటనపై సర్కార్ ఫ్లాష్ సర్వే..

## బీఆర్ఎస్ తీరును ప్రజలు తప్పుపట్టారన్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్:తెలంగాణలో గత 3 రోజుల పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం ఫ్లాష్ సర్వే నిర్వహించిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ ఘటనల్లో రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత కంటే బీఆర్ఎస్ నేతల తీరునే ప్రజలు తప్పుబట్టినట్లు సర్వేలో తేలిందని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీలో సభ్యుల హాజరు, వ్యక్తిగత పనితీరు, నియోజకవర్గ సమస్యలను సభలో ప్రస్తావించడం వంటి అంశాలపై ఎమ్మెల్యేలకు.. సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు సూచించారు.తెలంగాణ అసెంబ్లీ వేదికగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం మరింత వేడెక్కింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో ఇటీవల అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న పరిణామాలు, ప్రతిపక్షాల వ్యవహారశైలి,





ప్రభుత్వ భవిష్యత్ వ్యూహంపై కీలకంగా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినట్లు చెబుతున్న ఓ ఫ్లాష్ సర్వే ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేల ముందు ప్రస్తావించినట్లు తెలుస్తోంది.
అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలపై ప్రభుత్వం.. ఫ్లాష్ సర్వే చేయించిందని సీఎం రేవంత్‌రెడ్డి సమావేశంలో తెలిపారు. ఆ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించలేదని.. బదులుగా బీఆర్ఎస్ నేతల వ్యవహారశైలినే ప్రజలు తప్పుబట్టినట్లు తేలిందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదీన అసెంబ్లీ గేటు వద్ద చోటుచేసుకున్న పరిణామాలు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివాదం.. ఎర్రవల్లిలో చోటుచేసుకున్న శుద్ధీకరణ కార్యక్రమం వంటి అంశాలను సీఎం రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. ఈ ఘటనలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా ఎమ్మెల్యేలకు వివరించినట్లు తెలుస్తోంది.
ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అసెంబ్లీ కార్యకలాపాలను సజావుగా సాగనివ్వకుండా కుట్ర చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించినట్లు సమాచారం. మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఫామ్‌హౌస్‌లో సమావేశమై సభను అడ్డుకునే వ్యూహాన్ని రూపొందించారని ఆయన విమర్శించినట్లు తెలుస్తోంది. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నేతలు సమాచారం.

### సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన

# సీఎల్పీ సమావేశం..



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణపైనా చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా శాసనసభను సజావుగా సాగనివ్వకుండా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కుట్ర చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన అసెంబ్లీ కార్యకలాపాలను అడ్డుకునే వ్యూహం రూపొందించారని విమర్శించారు. అధికారం కోల్పోయినా వారు అహంకారం వీడలేదని మండిపడ్డారు. పోలీసు సిబ్బందిలో కేటీఆర్‌కు తాను కనిపించినట్టు ఉన్నానని, అంత ఆక్రోశంతో వారిపై ఆయన దాడులు చేశారని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులపై అనుచితంగా వ్యవహరించారని, మహిళా అధికారుల ఎదుట చొక్కాలు విప్పి ఇబ్బంది కలిగించారని మండిపడ్డారు. శాసనసభాపతినీ అత్యంత అభ్యంతరకరంగా దూషించారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నుంచి రాజకీయంగా ఎదిగి ఆ పార్టీకి నష్టం చేకూర్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని సీఎం విమర్శించారు.

### ఆర్టీసీని నిర్వీర్యం చేసిన

# బీఆర్ఎస్ ప్రభుత్వం

: మంత్రి పొన్నం



హైదరాబాద్, సెప్టెంబర్ 10: ఆర్టీసీ పేద ప్రజలకు లైఫ్ లైన్ లాంటిదని తెలంగాణ రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకార్ అభివర్ణించారు. గురువారం అసెంబ్లీలో ఆర్టీసీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో మినీ ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని చూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 540 ఎలక్ట్రికల్ బస్సులు నడుస్తున్నాయని వివరించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన రోజే అసెంబ్లీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు.గత ప్రభుత్వం టీజీఎస్‌ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఆర్టీసీ డిపోలలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యాదాద్రి జిల్లాలోని వంగపల్లి మండలంలో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌లో ఆర్టీసీ డిపోల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

### ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై అసెంబ్లీలో చర్చ..

# భట్టి విక్రమార్క ఏం చెప్పారంటే..

హైదరాబాద్: తెలంగాణలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రిజర్వాయర్లపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేస్తున్నాయని చెప్పారు. నాగార్జునసాగర్, శ్రీశైలం సహా పలు రిజర్వాయర్లను పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా సభ్యులు సోలార్ పవర్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి వివరణ ఇస్తూ కీలక విషయాలను వెల్లడించారు.
ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని తెలిపారు. అయితే, దీనికి అధిక



వ్యయం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల కారణంగా ఒక్క మెగావాట్‌కు రూ.1.30 కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. కేంద్రం నిబంధనలు సడలిస్తే పెట్టుబడులు మరింత పెరుగుతాయని భట్టి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందని.. పారిశ్రామిక వృద్ధితో డిమాండ్ భారీగా పెరుగుతోందన్నారు. మరోవైపు, విద్యుత్ సబ్సిడీల కోసం ఏటా రూ.19 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.అలాగే, సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపైనా కాంగ్రెస్ సర్కార్ దృష్టి పెట్టిందని ఉప ముఖ్యమంత్రి భట్టి పేర్కొన్నారు. ఈ మేరకు అమ్రాబాద్‌లో 80 గ్రామాల సోలరైజేషన్‌కు పైలట్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఆయా గ్రామాల్లో మైక్రో గ్రిడ్‌ల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. మరోవైపు, గిరిజన ప్రాంతాల్లో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఇందుకోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించి నట్లు వెల్లడించారు.

# ఛాత్రోన్ కీ గూంజ్'

### ప్రచారాన్ని వేగవంతం చేస్తున్న రాహుల్



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సెప్టెంబర్ 19న మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దేశ విద్యా వ్యవస్థలోని లోపాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు రాహుల్ గాంధీ ఈ ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 19న మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో విద్యార్థులు, యు వతతో ఆయన నేరుగా సమా వేశం కానున్నారు.సోషల్ మీడియా వేదికగా 'జెన్ జీ' విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన రాహు ల్ గాంధీ, 'నా ప్రియమైన విద్యార్థులారా, యువతరమా.. దేశంలో దెబ్బతిన్న విద్యా వ్యవస్థ మీ ఆశల దివ్వెలను ఆర్పివేసి, భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తోంది' అంటూ ఆం దోళన వ్యక్తం చేశారు.ఈ వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి ప్రతి విద్యార్థి స్వరం, వారి బా ధలు, సూచనలు వినడం ఎంతో అవసరమని రాహుల్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమ స్యలను, సలహాలను పంచుకోవడానికి ప్రత్యేక లింక్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

# విజయ్ కు ఈసీ బిగ్ న్యూస్

## టీవీకే పార్టీ, గుర్తుపై కీలక నిర్ణయం..!

తమిళనాడు: ఈ ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఘన విజయం సాధించడమే కాకుండా, ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేసిన టీవీకే అధినేత విజయ్ కు కేంద్ర ఎన్నికల సంఘం ఇవాళ గుడ్ న్యూస్ చెప్పింది. విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగానికి 2024లో నమోదైన రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ ఇచ్చిన ఈసీ.. ఇవాళ రాష్ట్ర పార్టీగా గుర్తింపు నిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే టీవీకే గుర్తు విజిల్ ను ఆ పార్టీకి శాశ్వత చిహ్నంగా కూడా కేటాయించింది. దీంతో టీవీకే శ్రేణులు సంతోషంలో మునిగిపోయాయి. ఈసీ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం విజయ్ సుదీర్ఘ ట్వీట్ పెట్టారు.నా హృదయంలో నిలిచిన తమిళనాడు ప్రజలందరికీ విజయ్ హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా, మీరు నాపై అపారమైన ప్రేమను కురిపించారు, నా జీవితంలో ఒక అరుదైన, ఉన్నతమైన స్థానాన్ని



కల్పించడమే కాకుండా, ప్రతి ఇంట్లోనూ, ప్రతి హృదయంలోనూ–ఒక కుటుంబ సభ్యుడిగా, బంధువుగా, కొడుకుగా, సోదరుడిగా, తమ్ముడిగా–నాకు శాశ్వత స్థానాన్ని ఇచ్చి, అమ్మలాంటి ఆప్యాయతతో నన్ను ఆదరించారని విజయ్ ఈ సందర్భంగా తెలిపారు. తమకు సర్వస్వం ప్రసాదించిన తమిళనాడు ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళ సమాజానికి కృతజ్ఞతలు ఎలా తీర్చుకోవాలనే దానిపై ఆలోచించి, దానికి ప్రతీకగా 2024లో 'తమిళనాడు విక్టరీ పార్టీ' (ఎఖ)ని ప్రారంభించామన్నారు.లౌకిక సామాజిక న్యాయం అనే విధానంతో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి కేవలం 27 నెలలే అయ్యిందని, అయినప్పటికీ, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో నిరూపితమైనట్లుగా, తమిళనాడు రాజకీయ చరిత్రలో మునుపెన్నడూ లేని అద్భుతాన్ని తాము సాధించామన్నారు. 35% ఓట్లతో, మీరు టీవీకేని అతిపెద్ద పార్టీగా నిలబెట్టారన్నారు. మీ తీర్పును గౌరవిస్తూ, ప్రజాస్వామ్య శక్తుల మద్దతుతో, మీ సేవకుడిగా మరియు తమిళనాడు ప్రజల ముఖ్యమంత్రిగా, అవినీతి రహిత, నిజాయితీతో కూడిన పరిపాలనను అందించాలనే ఆశయానికి కట్టుబడి ఉన్నానని విజయ్ తెలిపారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చాలి'..

## కలెక్టర్లకు సీఎం చంద్రబాబు ఆదేశం


అమరావతి: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు లేదా ఇంటి స్థలం పట్టా అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణం, పేదల ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణపై అమరావతిలో ఈ రోజు (గురువారం) జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన సమీక్షించారు. ఈ ప్రక్రియను ఏడాదిలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 1.43 లక్షల మందిని ఇళ్ల పట్టాలకు అర్హులుగా గుర్తించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరో 1.26 లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, అక్టోబర్ 15 నాటికి వాటన్నింటినీ పూర్తిచ స్తామన్నారు. 1,692 గ్రామాల్లో సుమారు 18 వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన భూమిని ఇప్పటికే గుర్తించామని వివరించారు. కొత్తగా ఎంతమందికి ఇళ్ల పట్టాలి వ్వాలి? ఎంతమంది ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించాల్సి ఉందనే అంశంపై పక్కాగా లిస్ట్ ప్రిపేర్



చేయాలని సీఎం ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పట్టాలు పంపిణీ చేయాలని సూచించారు.ఏపీలో గృహ నిర్మాణ పురోగతి వివరాలపై చంద్రబాబు ఆరా తీయగా.. ఇప్పటివరకు 5.92 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తైనట్టు అధికారులు తెలిపారు. మరో 5.32 లక్షల ఇళ్లు ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నిర్మాణంలో ఉన్న అన్ని గృహాలనూ వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఇళ్ల నిర్మాణం, ఇంటి పట్టాల పంపిణీ విషయంలో కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేసిన ఆయన.. 10 రోజుల్లో సమగ్ర యాక్షన్ ప్లాన్‌తో రావాలని ఆదేశించారు.ఇంటి నిర్మాణం, పట్టాల అంశాలకు జిల్లా కలెక్టర్లు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తిచేసేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు కూడా చొరవ తీసుకుని అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇందుకోసం టైమ్‌బౌండ్ ప్రోగ్రాం రూపొందించి అమలు చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు ఇళ్లు, ఇంటి స్థలం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఆదేశించారు.

# మమల్ని గెలిపిస్తే 5 వేల డాలర్ల చొప్పున ఇస్తాం

: ట్రంప్



అమెరికా: అమెరికాలో త్వరలో మిడ్‌టర్మ్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచి తీరాలని పట్టుదలతో ఉన్న అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ తాజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి చట్టసభల్లో తమకు మెజారిటీ దక్కేలా చేస్తే వయోజనులైన అమెరికన్లకు ఒక్కొ క్కరికీ 5 వేల డాలర్ల చొప్పున ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ చెల్లింపులకు ట్రంప్ డివిడెండ్ అని కూడా ఆయన పేరుపెట్టారు. 'డివిడెండ్' ఇచ్చేం దుకు అధ్యక్షుడు ట్రంప్ ఓ షరతు కూడా విధించారు. ఈ డబ్బును అమెరికాలో మాత్రమే ఖర్చు పెట్టాలని స్పష్టం చేశారు. 'ఈ డబ్బును మీరు కెనడాలో ఖర్చు పెట్టకూడదు. చైనా, జర్మనీ పర్యటనలకు వెళ్లి ఖర్చు చేయకూడదు. అమెరికాలోనే ఈ డబ్బును వినియోగించాలి' అని అన్నారు. ఓటింగ్ సరళిని ప్రభావితం చేసేలా ట్రంప్ ఇలా బహిరంగంగా ఓటర్లకు డబ్బు ఆశ చూపించడం అమెరికాలో కలకలానికి దారి తీసింది.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీజేపీ నేత బలరాం

**రామచంద్రపురం, సెప్టెంబర్ 10: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

వెట్టిచాకిరి సంకెళ్లను తెంచి, గడీల అహంకారాన్ని గడగడలాడించిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని బీజేపీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు, శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ 42వ వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం 268 డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ బాలవిహార్ పార్క్ వద్ద గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. "నా భూమి నాది, నా చెమటతో పండించిన పంట నాది" అంటూ నిరంకుశ దొరతనానికి ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి



ఐలమ్మ అని కొనియాడారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన చారిత్రాత్మక పోరాటంలో ఆమె తెగువ భావితరాలకు నిత్య స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ శాఖ నాయకులు చాకలి నరసింహ, ప్రభు, చాకలి లింగయ్య, శ్రీనివాస్, సాయి, అంజయ్య, భిక్షపతి కృష్ణ, సుధాకర్, కరిక కృష్ణ, తుకారం, అనిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ జి ఎఫ్ ఆటల పోటీల బహుమతుల ప్రధానోత్సవం


**చేగుంట సెప్టెంబర్ 10 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ పోటీలలో గెలుపొందినటువంటి క్రీడాకారులకు చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటలు శారీరక,మానసిక వికాసానికి,తోడ్పడతాయని, గెలుపు ఓటములు సమానంగా స్వీకరించడానికి, నాయకత్వశీ పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ ఆటలతోపాటు చదువులలో కూడా రాణించాలని జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో చేగుంటను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ సందర్భంగా అండర్ 17 బాయ్స్ వాలీబాల్ ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ వడి యారం, ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ చందాయిపేట్, గర్ల్స్ లో ప్రథమ స్థానం స్పోర్ట్స్ స్కూల్, ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ ఇబ్రహీంపూర్, అండర్ 14 బాయ్స్ లో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ ఇబ్రహీంపూర్, ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ వడి



యారం, గర్ల్స్ లో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ చందాయిపేట్, ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ ఇబ్రహీంపూర్, కబడ్డీ అండర్ 17 బాయ్స్ లో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ మక్క రాజుపేట్, ద్వితీయ స్థానం శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్, గర్ల్స్ లో ప్రథమ స్థానం జడ్పిహెచ్ఎస్ చందాయిపేట్, ద్వితీయ స్థానం కేజీబీవీ రెడ్డిపల్లి, అండర్ 14 బాయ్స్ లో ప్రథమ స్థానం జడ్పిహెచ్ఎస్ మక్కరాజుపేట్, ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ చందాయిపేట్, గర్ల్స్ లో ప్రథమ స్థానం స్పోర్ట్స్ స్కూల్, ద్వితీయ స్థానం కేజీబీవీ రెడ్డిపల్లి, ఖో ఖో అండర్ 17 బాయ్స్ లో ప్రథమ స్థానం జడ్పిహెచ్ఎస్ చందాయిపేట్, ద్వితీయ స్థానం గీత హై స్కూల్, గర్ల్స్ లో ప్రథమ స్థానం స్పోర్ట్స్ స్కూల్, ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ చేగుంట, అండర్ 14 బాయ్స్ లో ప్రథమ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ చందాయిపేట,ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ రెడ్డిపల్లి, గర్ల్స్ లో ప్రథమ స్థానం స్పోర్ట్స్ స్కూల్, ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ చందాయిపేట్, గెల్పొందారని మండల ఎజిఎఫ్ సెక్రటరీ శారద తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్కరాజుపేట కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటరామిరెడ్డి, చందాయిపేట హెచ్ఎం విట్టల్ రెడ్డి, తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, పిఆర్టియు మండల అధ్యక్షులు నాగరాజు, తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు నరసింహారావు, ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి మనోహర్రావు, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి మణిరామ్, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, పీడీలు మంజులత, శంకర్, గిరిజ, రజిత, నరేష్,నవీన్ బాల్రాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీలలో శ్రీ కృష్ణవేణి విద్యార్థుల విజయం



**చేగుంట సెప్టెంబర్ 10 మెదక్ టుడే న్యూస్**

( ఎస్ జి ఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17 బాయ్స్ కబడ్డీ మండల స్థాయిలో మోడల్ స్కూల్లో నిర్వహించిన కబడ్డీ ఆటల్లో 10 స్కూళ్ళ విద్యార్థులు పోటీ పడగా. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందడం జరిగింది విద్యార్థులకు ఎం. ఈ. ఓ నీరజ చేగుంట సర్పంచ్ సంద్రుగు ప్రవంతి చేతుల మీదుగా మెమొంటో మెడల్స్ అందచేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ కృష్ణవేణి పాఠశాలకు చెందిన సాయి విగ్నేష్(10వ) రుతికేష్(10వ )విద్యార్థులు మెదక్ జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ స్కూల్ జిల్లా స్థాయిలో జరిగే (ఎస్ జి ఎఫ్) క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగిందని మండల స్థాయిలో నే గాకుండా జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రానిస్తూ, తల్లి దండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎం ఈ వో నీరజ తెలిపారు .మా పాఠశాల విద్యార్థులు మండల స్థాయి లో ద్వితీయ పొందడమే కాకుండా ఇద్దరు విద్యార్థులు జిల్లా ఎంపిక కావడం పట్ల ప్రోత్సాహాన్ని కనబరుస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ ద్యావ రేణుక లింగమూర్తి, డైరెక్టర్ నాగరాజు, పి ఈ టి బాలరాజ్ మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.

# తెలంగాణ వీరవనితకు ఘన నివాళి చేగుంటలో చాకలి ఐలమ్మ వర్ధంతి





**చేగుంట, సెప్టెంబర్ 10 మెదక్ టుడే న్యూస్**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను గురువారం చేగుంట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, రజక సంఘం సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆమె చేసిన త్యాగం, తెగువ నేటి తరానికిస్ఫూర్తి దాయకమన్నారు.

ఈ కార్యక్రమంలో చేగుంట ఉజ్జ యిని మహాకాళి ఆలయ అధ్యక్షుడు సంద్రుగు సతీష్, తిమ్మాయిపల్లి సర్పంచ్, చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ రజక సంఘం అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి రవి, సంఘం సభ్యులు బాలేష్, విజయ్, సాదుల్లా, శరత్, సురేష్, సాయిబాబా, శ్రీధర్, నర్సింలు, ఆంజనేయులు, నవీన్, సంపత్, మల్లేష్, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ చిరస్మరణీయం కాంగ్రెస్ సీనియర్ నేత పట్నం దేవదానం

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 10: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యవస్థకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా పట్టి గర్జించిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు నేటికీ స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్నం దేవదానం అన్నారు. సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్నం దేవదానం, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్నం దేవదానం మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితం కాదని, ఆమె పీడిత ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని కొనియాడారు. వెట్టిచాకిరీ, భూస్వామ్య దౌర్జన్యాలు రాజ్యమేలుతున్న కాలంలో తన నాలుగు ఎకరాల భూమిని కాపాడుకోవడం కోసం విసునూరు రామచంద్రారెడ్డి లాంటి క్రూరమైన గడీల దొరలను ఎదిరించి నిలిచిన ధైర్యశాలి అని గుర్తుచేశారు. ఆమె సాగించిన వీరోచిత పోరాటమే తెలంగాణ సాయుధ



రైతాంగ పోరాటానికి ఊపిరి పోసిందన్నారు. మహిళా చైతన్యానికి, హక్కుల సాధనకు ఐలమ్మ పోరాటం దిక్సూచి వంటిదని, భావితరాలకు ఆమె త్యాగాలను తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సమానత్వం కోసం ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు.

# వెట్టిచాకిరీపై తిరుగుబాటు చేసిన వీరవనితకు ఘన నివాళి వడియారంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

**చేగుంట, సెప్టెంబర్ 10 మెదక్ టుడే న్యూస్**

తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చేగుంట మండలం వడియారం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. 1895 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో జన్మించిన చాకలి ఐలమ్మ.. 1985 సెప్టెంబర్ 10న పాలకుర్తిలో మరణించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకన్నగారి సాయి కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ బండారి నాగ



రాజు, రజక సంఘం అధ్యక్షుడు లింగం, ఉపాధ్యక్షుడు బాలేష్, కార్యదర్శి సత్యనారాయణ, రజక సంఘ సభ్యులు రామస్వామి, సిద్ధిరాములు, కుమార్, ఎల్లం, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడాపోటీలలో రాణించిన గీతం విద్యార్థిని

- పికిల్ బాల్ ప్రపంచ కప్ 2026లో రెండు పతకాలు సాధించిన బీబీఏ తొలి ఏడాది విద్యార్థి ఆశ్రిత

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 10: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

వియత్నాంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ పికిల్ బాల్ ప్రపంచ కప్ 2026 పోటీలలో, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, బీబీఏ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజుదాట్ల రెండు పతకాలు సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారు. 18 ఏళ్ల లోపు విభాగంలో పోటీపడిన ఆశ్రిత, అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, బాలికల సింగిల్స్ లో రజత పతకాన్ని, డబుల్స్ లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఒక అంతర్జాతీయ క్రీడా పోటీలలో సింగిల్స్, డబుల్స్.. రెండింటిలోనూ పతకాలు సాధించడం ఒక గొప్ప ఘనత. ఇది ప్రపంచ వేదికపై రాణించాలనే ఆమె ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదల, సంకల్పానికి నిదర్శనం. ఆశ్రిత సాధించిన ఈ విజయం ఆమె కఠోర శ్రమ, నిబద్ధత, పికిల్ బాల్ పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనం. ఆమె విజయం, చదువుకు అతీతంగా రాణించడం,సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే అవకాశాలను అందిపుచ్చుకోవడం ప్రాముఖ్యతను కూడా చాటి చెబుతోంది. ఒక అంతర్జాతీయ క్రీడా



కార్యక్రమంలో గీతంకు ప్రాతినిధ్యం వహించడం ద్వారా, ఇతర రంగాలలో రాణించాలని ఆకాక్షించే తోటి విద్యార్థులకు ఆమె స్ఫూర్తిగా నిలిచారు. గీతం నాయకత్వం, ఆశ్రిత సాధించిన ఈ అద్భుత విజయానికి అభినందించి, ఆమె అంకితభావం, క్రీడా స్ఫూర్తి, శ్రేష్ఠత పట్ల నిబద్ధతను ప్రశంసించింది. ఆమె మరిన్ని విజయాలను సాధించి, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ప్రోత్సహించారు. వియత్నాంలో తన అద్భుతమైన ప్రదర్శనతో, ఆశ్రిత వర్ధమాన యువ క్రీడాకారులకు ఒక గొప్ప ప్రమాణాన్ని నెలకొల్పింది. అంకితభావం, పట్టుదల, నిరంత కృషితో ఆశయాలను అంతర్జాతీయ వేదికపై విజయాలుగా మార్చుకోవచ్చని ఆమె ప్రస్థానం నిరూపిస్తోంది. గీతంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవంహైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ కు చెందిన అప్లైడ్ సైకాలజీ విభాగం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ఆత్మహత్యల నివారణపై బహిరంగ చర్చలను ప్రోత్సహించడం లక్ష్యంగా పలు కార్యక్రమాలతో సెప్టెంబర్ 10న ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పాటించింది. ఆత్మహత్యలపై కథనాన్ని మార్చడం', 'చర్చను ప్రారంభించ ండి' అనే ఇతివృత్తంతో, మానసిక ఆరోగ్యంపై నెలకొన్న మౌనాన్ని ఛేదించడం, అలాగే వ్యక్తులు సహాయం కోరడానికి సౌకర్యవంతంగా భావించే సహాయక వాతావరణాన్ని



సృష్టించడం యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పారు. భావోద్వేగ శ్రేయస్సు, మానసిక ఆరోగ్య సవాళ్లు, మద్దతు, ఆశ, ఆత్మహత్యల నివారణ వంటి అంశాలను అన్వేషించే ప్రదర్శనలు, కళాకృతులు, ఇతర సృజనాత్మక వ్యక్తీకరణల ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ చొరవ గీతం సమాజాన్ని సంభాషణలు ప్రారంభించడానికి, కళంకాన్ని సవాలు చేయడానికి, భావోద్వేగ బాధలను అనుభవిస్తున్న వారి పట్ల సానుభూతి, అవగాహనను పెంపొందించడానికి ప్రోత్సహించింది. ఈ కార్యక్రమాల ద్వారా, అప్లైడ్ సైకాలజీ విభాగం ప్రాంగణం అంతటా మరింత అవగాహన కల్పించడానికి, శ్రద్ధ, అనుబంధం, మద్దతు సంస్కృతిని ప్రోత్సహించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

# పోలీస్ అధికారుల సంఘం ఎన్నికల్లో అంబర్ సింగ్ ఘన విజయం



- సీపీ, ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన విజేతలు

**అమీన్‌పూర్ , సెప్టెంబర్ 10: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ స్థానానికి నిన్న నిర్వహించిన ఎన్నికల్లో అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన అంబర్ సింగ్ ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం ఆయన తన బృందంతో కలిసి కమిషనరేట్ కార్యాలయంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ గెలుపొందిన అంబర్ సింగ్ తో పాటు వారి టీమ్ సభ్యులందరికీ ప్రత్యేకంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అంబర్ సింగ్ మాట్లాడుతూ, తన గెలుపుకు సంపూర్ణ మద్దతునిచ్చి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శ్రీనివాస్, అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి, సిఐలు, ఎస్సైలుల తో పాటు సంఘం ప్రతినిధులు, టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కరెంట్ వాడకం ఆల్-టైమ్ రికార్డ్.. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ వినియోగం

తెలంగాణలో 19,543 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్ గతేడాదితో పోలిస్తే 23 శాతం పెరిగిన కరెంట్ వాడకం అన్ని రంగాల్లో విద్యుత్ వినియోగం పెరగడమే కారణం తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం సరికొత్త రికార్డు సృష్టించింది. బుధవారం ఉదయం 10:41 గంటలకు రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్‌ను విజయవంతంగా సరఫరా చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది మార్చి 27న నమోదైన 19,506 మెగావాట్ల రికార్డును కేవలం ఆరు నెలల వ్యవధిలోనే అధిగమించడం గమనార్హం. గతేడాది ఇదే రోజు (2025 సెప్టెంబర్ 9) రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15,906 మెగావాట్లుగా నమోదైంది. దానితో పోలిస్తే, కేవలం ఏడాది వ్యవధిలోనే డిమాండ్ 23 శాతం పెరిగింది. రాష్ట్రంలో వ్యవసాయ, గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వాడకం గణనీయంగా పెరగడమే ఈ రికార్డు స్థాయి డిమాండ్‌కు



ప్రధాన కారణమని అధికారులు విశ్లేషిస్తున్నారు. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ స్థిరంగా పెరుగుతూ వస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 15,497 మెగావాట్లుగా ఉన్న గరిష్ఠ డిమాండ్, 2023-24లో 15,623 మెగావాట్లకు, 2024-25లో 17,162 మెగావాట్లకు పెరిగి, తాజాగా 19,543 మెగావాట్ల మైలురాయిని దాటింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం వంటి సవాళ్లు ఎదురైనప్పటికీ, రాష్ట్ర విద్యుత్ సంస్థలు ముందుచూపుతో ప్రణాళికలు రచించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా డిమాండ్‌కు తగినట్లుగా సరఫరాను కొనసాగించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. తక్షణ అవసరాలు, దీర్ఘకాలిక వ్యూహాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన నేడు ఇంధన శాఖపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో భవిష్యత్తులో పెరిగే డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. వారు కోరుకున్న విధంగా ఆరోగ్య సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. జులై 17 నుంచి నూతన ఈహెచ్ఎస్ సదుపాయం అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈహెచ్ఎస్ పరిధిలో 17 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. అర్హులందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. ఓటీపీతో హెల్త్ కార్డు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.గురువారం శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈహెచ్ఎస్ కింద ఏడాదికి రూ.1,056 కోట్ల బడ్జెట్ కేటాయించామని చెప్పారు. నెలకు రూ.88 కోట్ల నిధులు సమకూరుతున్నాయని వివరించారు. ఉద్యోగులు, పెన్షనర్లు 1.5 శాతం చొప్పున చెల్లింపు.. ప్రభుత్వం కూడా అంతే మొత్తం చెల్లిస్తుందని పేర్కొన్నారు. 921 ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఆ జాబితాలో 114 ప్రభుత్వ, 807 ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 37 వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం 12 జిల్లాల్లో 12 వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరో 25 వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటివరకు 8,511 కేసులకు రూ.55.14 కోట్ల ప్రీ-ఆథరైజేషన్ చేసినట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.

# కనీస వేతనాలు చెల్లించడంలో దేశానికి తెలంగాణ ఆదర్శం



**హైదరాబాద్, సెప్టెంబర్10:** కనీస వేతనాలు చెల్లించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శ ంగా నిలిచిందని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి తెలిపారు. సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. గురువారం తెలంగాణ అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.అయితే ఇప్పటికే ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ సమస్యలపై ప్రభుత్వం కమిటీ వేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నదీమ్ కమిటీ నివేదిక వచ్చిన తర్వాత ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు.సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రకటించారు.

# పండుగల ఏర్పాట్లు అభివృద్ధి పనులే లక్ష్యం

# ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత

- ఘనంగా మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం
- పలు అభివృద్ధి తీర్మానాలకు కౌన్సిలర్ల ఆమోదం

**పటాన్‌చెరు సెప్టెంబర్ 10: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం లక్డారం వార్డు కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత, కమిషనర్ వెంకట కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వార్డుల వారీగా పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల ముగిసిన బోనాల ఉత్సవాలు,




రాబోయే వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన వ్యయాలు, నిధుల వినియోగంపై సమీక్ష నిర్వహించి కౌన్సిల్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. అలాగే త్వరలో రానున్న బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లు, నిధుల కేటాయింపులకు సంబంధించి సభ్యులు ఆమోదం తెలిపారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పారిశుధ్యం, నిరంతర తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మురుగు కాలువలు (డ్రైనేజీ), సీసీ రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై కౌన్సిలర్లు చర్చించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, మౌలిక వసతులు మెరుగుపరచడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ సమావే శంలో స్థానిక కౌన్సిలర్లు, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోసం నీళ్లివ్వం.. తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ స్పష్టీకరణ


**హైదరాబాద్ :** సాగు, తాగునీటికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేఆర్ఎంబీ ఆదేశం ఎల్ నినో ప్రభావంతో నీటిని పొదుపుగా వాడాలని తెలుగు రాష్ట్రాలకు సూచన నీటి పంపకాలపై ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి భగ్గుమన్న విభేదాలు 66:34 నిష్పత్తిలో నీరు కేటాయించాలని కోరుతున్న ఆంధ్రప్రదేశ్ 50:50 వాటా కావాలని డిమాండ్ చేస్తున్న తెలంగాణ ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లోని నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని ఉభయ తెలుగు రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సూచించింది. ఉమ్మడి జలాశయాల నుంచి కేవలం విద్యుదుత్పత్తి కోసం నీటిని విడుదల చేయడం సాధ్యపడదని స్పష్టం చేసింది. తాగునీటికి ప్రథమ, సాగునీటికి ద్వితీయ ప్రాధాన్యం ఇచ్చిన తర్వాతే మిగిలిన అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని బోర్డు తేల్చి చెప్పింది. ఈ మేరకు సెప్టెంబరు 4న కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కంబోజ్ నేతృత్వంలో జరిగిన త్రిసభ్య




కమిటీ సమావేశ మినిట్స్‌ను బోర్డు ఇరు రాష్ట్రాలకు పంపింది. 2026 సెప్టెంబరు నుంచి 2027 ఆగస్టు వరకు సాగునీటి కేటాయింపులపై ఈ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరరాష్ట్రాలకు పంపింది. 2026 సెప్టెంబరు నుంచి లేదు. ఈ అంశాన్ని త్వరలో జరగనున్న 21వ కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో చర్చించనున్నాం. అయితే, ఈ సమావేశ మినిట్స్‌లో వాస్తవాలను పొందుపరచలేదని, వాటిని తాము అంగీకరించడం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ రమేశ్ బాబు కేఆర్ఎంబీ ఛైర్మన్‌కు లేఖ రాశారు. మరో వైపు, తమ రాష్ట్రంలో తాగునీటి సరఫరా, చెరువుల నింపడం కోసం వచ్చే ఏడాది ఆగస్టు వరకు 104 టీఎంసీల నీరు అవసరమని ఆంధ్రప్రదేశ్ ఈఎన్‌సీ బోర్డుకు విన్నవించారు. సెప్టెంబరు 3 నాటి నీటి నిల్వల ప్రకారం 66:34 నిష్పత్తిలో తమ వాటాకు రావాల్సిన 97.41 టీఎంసీలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. దీనికి భిన్నంగా, నీటి పంపిణీ 50:50 ప్రాతిపదికన జరగాలని తెలంగాణ ఈఎన్‌సీ డిమాండ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని షెడ్యూల్ 12 ప్రకారమే నీటి వినియోగ ప్రాధాన్యతలను నిర్దేశించినట్లు బోర్డు స్పష్టం చేసింది.

# ఏకంగా సెక్రటేరియట్‌లోనే లంచం.. ఏసీబీ చేతికి చిక్కిన ఉద్యోగి

**హైదరాబాద్ :** తెలంగాణ సచివాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) సెక్షన్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఎంఆర్ఎఫ్ చెక్కు కోసం లంచం అడగడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. గురువారం సచివాలయ ప్రాంగణంలో నిఘా ఏర్పాటు చేశారు. సచివాలయంలోని దేవాలయం వద్ద బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడి నుంచి రూ.లక్ష లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.



ఆ తర్వాత సీఎంఆర్ఎఫ్ సెక్షన్‌లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేయడం వెనుక మరికొందరి పాత్ర ఉందా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో రెగ్యులర్ అధికారుల ప్రమేయం ఉందా? అన్నదీ ఏసీబీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.


# ఫాంహౌస్ నుంచే దళితులపై దాడులకు ప్రణాళికలు రచిస్తున్నారు: అద్దంకి దయాకర్



**హైదరాబాద్ :** అసెంబ్లీ సమావేశాల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య పోరు తీవ్రరూపం దాల్చింది. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ కక్షపూరిత కుట్రలు చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు."కాంగ్రెస్ శ్రేణులు డప్పులు కొడితే ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ ఏమైనా మైలపడిందా? దాన్ని శుద్ధి చేయడం ఎంతవరకు సమంజసం?" అని బీఆర్ఎస్ నాయకులను ఆయన సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలకు ప్రజాసమస్యలు పట్టవని, కేవలం రేవంత్ రెడ్డిపై ఉన్న కడుపుమంటతోనే అసెంబ్లీని అభాసుపాలు చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. దళిత వర్గానికి చెందిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డి తీవ్ర పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ వద్ద నిర్వహించిన 'చావు డప్పు' నిరసనపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని దయాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చట్టసభలు, ప్రజాస్వామ్యంపై గౌరవం లేదని, ఫాంహౌస్ నుంచే దళితులపై దాడులకు, ప్రభుత్వంపై కుట్రలకు ప్రణాళికలు రచిస్తున్నారని ఆరోపించారు. వారే తప్పులు చేసి, పైగా ప్రభుత్వంపై నిందలు వేయడం బీఆర్ఎస్‌కే చెల్లిందని, వారి నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు గుడ్‌న్యూస్ వయో పరిమితి మరో మూడేళ్లు పెంపు

**హైదరాబాద్ :** పోలీస్, ఫైర్, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) తదితర శాఖల్లో కానిస్టేబుల్ సమాన స్థాయి పోస్టుల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి గరిష్ఠ వయో పరిమితిని ప్రభుత్వం మరో మూడేళ్లు పెంచింది. ఈ మేరకు సాధా రణ పరిపాలన శాఖ బుధవారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. ప్రభుత్వం గతంలో వివిధ ఉత్తర్వుల ద్వారా యూనిఫాం సర్వీసుల్లో ప్రత్యక్ష నియామకాలకు గరిష్ఠ వయో పరిమితిని ఏడు సంవత్సరాల పాటు పెంచింది. అయితే హోంశాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ పోస్టులకు నిర్దేశించిన వయో పరిమితుల్లో వ్యత్యాసం ఉందని సర్కారు గుర్తించింది. కానిస్టేబుల్ పోస్టులకు మూడేళ్ల వయో పరిమితి పెంపు : ప్రస్తుతం సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు గరిష్ఠ వయో పరిమితి 32 ఏళ్లు కాగా,




కానిస్టేబుల్ పోస్టులకు 29 ఏళ్లుగా ఉండటాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశీ లించింది. ఈ వ్యత్యాసాన్ని తొలగించే ఉద్దే శంతో కానిస్టేబుల్, సమాన స్థాయి పోస్టులకు మరో మూడేళ్ల వయో పరిమితి సడలింపు ఇవ్వా లని నిర్ణయం తీసుకుంది. ఈ తాజా నిర్ణయం ప్రకారం పోలీస్, ఫైర్ సర్వీసెస్, ప్రిజన్స్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లోని కానిస్టేబుల్, తత్సమాన స్థాయి పోస్టులకు వయో పరిమితి మరో మూడు సంవత్సరాలు పెరుగుతుంది. అయితే పోలీస్ శాఖలోని పీసీ డ్రైవర్ ఉద్యోగాలకు మాత్రం ఈ పెంపు వర్తించదు. గతంలో ఇచ్చిన ఏడేళ్ల వయో పరిమితి పెంపునకు అదనంగా ఈ మూడేళ్ల సడలింపు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిబంధనలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చేపట్టే ప్రత్యక్ష నియామకాలకు వర్తింపజేయనున్నారు. ప్రభుత్వ మేరకు తదుపరి నోటిఫికే షన్‌ను తెలంగాణ రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించనున్నారు. ప్రభుత్వ విప్? బల్మూరి విజ్ఞప్తితో నిర్ణయం : పోలీస్ కానిస్టేబుల్ వయో పరిమితి పెంపు అంశాన్ని ప్రభుత్వ విప్? బల్మూరి వెంకట్ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వయో పరిమితిని పెంచుతూ జీవో జారీ చేసింది. సర్కారు నిర్ణయంపై ప్రభుత్వ విప్ బల్మూరి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సర్కారు తీసుకున్న తాజా నిర్ణయంతో ఎంతోమంది పోలీస్ అభ్యర్థులకు ఊరట లభించిందని, మళ్లీ పరీక్షలు రాసుకునే అవకాశం వచ్చిందన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువు పెంపు : తెలంగాణ పోలీస్ నియామక మండలి బోర్డు చేపట్టిన ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని పెంచారు. నేటితో గడువు ముగుస్తుండగా 16వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు పోలీస్ నియామక మండలి ఛైర్మన్ వి.వి.శ్రీనివాసరావు వెల్లడించారు. అగ్నిమాపక-విపత్తు నిర్వహణ, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, జైళ్ల శాఖల్లో కలిపి మొత్తం 7,437 పోస్టుల భర్తీకి జులై 29న నియామక మండలి నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను విడుదల చేసిన విషయం తెలిసిందే.

# తిరుమల భక్తులకు టీటీడీ భరోసా.. ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంపు!



**తిరుమల:** తిరుమల శ్రీవారి భక్తుల ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచిన టీటీడీ దేశంలోనే తొలిసారిగా సహజ మరణానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం సెప్టెంబర్ 15 నుంచి సాలకట్ల, అక్టోబర్ 12 నుంచి నవరాత్రి బ్రహ్మోత్సవాలుశ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తుల సంక్షేమం కోసం చారిత్రక నిర్ణయాలు తీసుకుంది. తిరుమలలో ప్రమాద వశాత్తు మరణించే భక్తుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. అదేవిధంగా, కొండపై సహజంగా మరణించే భక్తుల కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశంలోని ఆలయాల పరిపాలనలో ఇలాంటి పథకం అమలు చేయడం ఇదే తొలిసారని టీటీడీ పేర్కొంది. బుధవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అధ్యక్షతన జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఈవో ముద్దాడ రవిచంద్ర పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన దర్శనం కల్పించడమే తమ లక్ష్యమని ఛైర్మన్ మీడియాకు తెలిపారు. బ్రహ్మోత్సవాల షెడ్యూల్, సీఎం పర్యటన సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ సర్వం సిద్ధం చేసింది. సెప్టెంబర్ 15న ఉత్సవాల ప్రారంభం రోజున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అనంతరం పెద్దశేష వాహన సేవలో పాల్గొంటారు. సెప్టెంబర్ 16న రిలయన్స్ సంస్థ విరాళంగా అందించిన 25 ఎలక్ట్రిక్ బస్సులను ఆయన ప్రారంభించడంతో పాటు, టీటీడీ 2027 క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారు. భారీ ఏర్పాట్లు, భద్రత గతేడాదితో పోలిస్తే ఈసారి గరుడ సేవ రోజున 15-20 శాతం అధికంగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. దీనికి అనుగుణంగా రోజుకు 10 లక్షల లడ్డూలను బఫర్ స్టాక్‌గా సిద్ధం చేస్తున్నారు. అన్నప్రసాదం ఏర్పాట్లను కూడా గతేడాది 6.13 లక్షల భోజనాల నుంచి ఈసారి 9.30 లక్షలకు (52% పెరుగుదల) పెంచారు. భద్రతాపరంగా 3,000 మంది పోలీసులు, 2,500 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందిని మోహరిస్తున్నారు. పారిశుద్ధ్యం కోసం అదనంగా 3,300 మంది సిబ్బందిని నియమించారు. తిరుపతి నగరంలో ప్రత్యేక హోల్డింగ్ పాయింట్లు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి, అక్కడి నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా భక్తులను తిరుమలకు తరలించనున్నారు. ఈ సమావేశంలో పాలకమండలి మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని రిటైర్డ్ సీపీఎస్, ఎన్‌పీఎస్ పెన్షనర్లకు వర్తింపజేయడం, అన్నప్రసాదం వ్యర్థాలతో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు, నారాయణవనం, చెన్నైలోని శ్రీవారి ఆలయాల్లో బంగారు తాపడం పనులకు ఆమోదం తెలిపారు. యాత్రకు వచ్చి అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు ఈ కొత్త బీమా పథకాలు అండగా నిలుస్తాయని టీటీడీ విశ్వాసం వ్యక్తం చేసింది.

## జగన్ పాదయాత్ర ఏపీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే: యనమల



**అమరావతి, సెప్టెంబర్ 10:** స్థానిక సంస్థలు అంత ముఖ్యమైనవి కావని జగన్ భావించడం క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలనే దెబ్బతీసేలా ఉందంటూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు వ్యాఖ్యానించారు. దీనివల్ల వైసీపీ అధినేత ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరి మరోసారి బయటపడిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతానని, తద్వారా తనకున్న అపఖ్యాతి మరింత పెరుగుతుందని భయపడే ఆ ఎన్నికలను ఎదుర్కోవడానికి వెనుకాడుతున్నారనే విషయం జగన్ తన వ్యాఖ్యల ద్వారా స్పష్టం చేస్తున్నారని అన్నారు. బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటూ వైసీపీ నేతలు కోర్టులో కేసులు వేశారని యనమల అన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లతో సహా బీసీల సంక్షేమం పట్ల జగన్ ఎప్పుడూ ఆసక్తి చూపలేదని విమర్శించారు. గత వైసీపీ హయాంలో రిజర్వేషన్ల శాతాన్ని 34శాతం నుంచి 24శాతానికి తగ్గించినప్పుడు జగన్ మౌనంగా ఉండిపోయారని.. దీనివల్ల బీసీలు 10శాతం రిజర్వేషన్లను కోల్పోయారని తెలిపారు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మరోసారి మోసం చేయడం ద్వారా అధికారాన్ని దక్కించుకునేందుకే వచ్చే ఏడాది పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించుకున్నారని విమర్శించారు. ఈ పాదయాత్ర రాష్ట్ర లేదా ప్రజల శ్రేయస్సు కోసం కాదని.. కేవలం రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీయడానికే ఉద్దేశించినదంటూ యనమల రామకృష్ణుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ప్రైవేట్ భూమిని 22ఎలో పెడితే చర్యలు: అధికారులకు మంత్రి వార్నింగ్



**అమరావతి, సెప్టెంబర్ 08:** నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ భూమిని 22ఎలో పెడితే ఆ అధికారిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు. గురువారం అమరావతిలో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. కొత్తగా ఏదైనా భూమిని 22ఎ జాబితాలో చేర్చేందుకు విధివిధానాలను స్పష్టం చేస్తూ జీవో నెం.445 ఉత్తర్వులు ఇచ్చామని తెలిపారు. ఈ జీవో ప్రకారం ఏదైనా ప్రైవేట్ భూమిని 22ఎ జాబితాలో పెట్టాలంటే ఆ అధికారే దాన్ని నిరూపించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం కక్ష పూరితంగా 22ఎలో చేర్చిన 28 లక్షల ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించామని గుర్తు చేశారు. ఈ జీవో వచ్చిన తర్వాత 28,790 ఎకరాలను తొలగించాలంటూ ప్రభుత్వానికి దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిలో1,100 ఎకరాలను తొలగించామని.. మిగిలిన వాటిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ చెప్పారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మీ భూమి - బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి తెలిపారు. నిబంధనల ప్రకారం ఉన్న 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు ఈరోజు నుండి అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ఈ ఫ్రీ హోల్డ్ భూముల్లో అక్రమాలు చోటుచేసుకున్న 4 లక్షల ఎకరాలపై పూర్తి స్థాయి విచారణ చేపడతామని చెప్పారు. దీర్ఘకాలికంగా శతాబ్దాల కాలం పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. వట్టిచెరుకూరు, శెట్టిపల్లి, పుల్లడిగుంట, కంగుంది, అవులపల్లి, గూటుపల్లి, కోనసీమ జిల్లాల్లోని నాలుగు ప్రాంతాల్లో వేల మందికి వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు.

# ఏపీకి మరో కీలక రైల్వే ప్రాజెక్టు.. కేంద్రానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ధన్యవాదాలు




**అమరావతి:** రేణిగుంట-అరక్కోణం మధ్య 3, 4వ రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం ఏపీలో కనెక్టివిటీకి ఇది మరో పెద్ద ఊతమన్న సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టు కోసం రూ.1,157 కోట్లు కేటాయించినట్లు వెల్లడి తిరుపతి, రాయలసీమకు ప్రయోజనం కలుగుతుందన్న డిప్యూటీ సీఎం పవన్ ప్రధాని మోదీ, రైల్వే మంత్రికి ఇరువురు నేతల కృతజ్ఞతలుఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేణిగుంట-అరక్కోణం సెక్షన్‌లో మూడవ, నాలుగవ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని తిరుపతి, చిత్తూరు జిల్లాలకు మేలు జరగనుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఎన్డీయే డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ సర్కార్ హయాంలో ఆంధ్రప్రదేశ్ కనెక్టివిటీకి మరో పెద్ద ఊతం లభించింది. రేణిగుంట-అరక్కోణం సెక్షన్‌లో 3వ, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఏపీ పరిధిలోని తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 46 కిలోమీటర్ల మేర రూ.1,157 కోట్ల వ్యయంతో పనులు జరుగుతాయి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త లైన్ల నిర్మాణంతో రైళ్ల రద్దీ తగ్గడమే కాకుండా, రైళ్ల రాకపోకల్లో సమయపాలన మెరుగుపడుతుందని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా తిరుపతికి వెళ్లే యాత్రికులు, ప్రయాణికులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, సరుకు రవాణా కూడా వేగవంతమవుతుందని ఆయన అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. రాష్ట్ర మౌలిక సదుపాయాల బలోపేతానికి కేంద్రం నిరంతరం మద్దతు ఇస్తోందని కొనియాడారు. "దేశవ్యాప్తంగా రూ.10,021 కోట్ల విలువైన ఐదు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులతో భారతీయ రైల్వే నెట్‌వర్క్ రూపురేఖలు మారనున్నాయి. దీనిద్వారా దాదాపు 540 కిలోమీటర్ల కొత్త సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది" అని ఆయన తెలిపారు. అరక్కోణం-రేణిగుంట 3, 4వ లైన్ల నిర్మాణం వల్ల తిరుపతికి, రాయలసీమ ప్రాంతానికి కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దీనివల్ల రద్దీ తగ్గి పర్యాటకం, వాణిజ్యం, లాజిస్టిక్స్ రంగాలకు పెద్దపీట వేసినట్లు అవుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తం 17 జిల్లాలు, 2,121 గ్రామాలు, దాదాపు 52 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. ప్రతి కొత్త ట్రాక్ ప్రజలను అవకాశాలతో, వ్యాపారాలను మార్కెట్లతో అనుసంధానం చేస్తుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

## రాజ్‌భవన్‌కు చేరిన మాజీ మంత్రి జోగి రమేశ్ కుటుంబ వివాదం



**అమరావతి:** గవర్నర్‌ను కలిసి రక్షణ కల్పించాలని కోరిన కోడలు మేఘన
వరకట్నం కోసం వేధిస్తూ, హత్యాయత్నం చేశారని ఫిర్యాదు
జోగి రమేశ్ సహా 11 మంది కుటుంబ సభ్యులపై ఇప్పటికే కేసు నమోదుకేసును తెలంగాణకు బదిలీ చేసుకోవాలని గవర్నర్ సూచిన? మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేశ్ కుటుంబ వివాదం మరో కీలక మలుపు తిరిగింది. ఆయన కోడలు మేఘన, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి తన గోడు వెళ్లబోసుకున్నారు. తన భర్త, అత్తమామల నుంచి ప్రాణహాని ఉందని, తనకు తక్షణమే రక్షణ కల్పించాలని ఆమె గవర్నర్‌ను అభ్యర్థించారు. వరకట్న వేధింపులు, హత్యాయత్నం వంటి తీవ్ర ఆరోపణలతో ఆమె గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయిన మేఘన, తన అత్తమామలు అదనపు కట్నం కోసం తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపించారు. తన భర్త రాజీవ్, మామ జోగి రమేశ్, అత్త శకుంతల సహా కుటుంబ సభ్యులు తనపై పలుమార్లు హత్యాయత్నం చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తన వాదనలు విన్న గవర్నర్, ఈ కేసును తెలంగాణకు బదిలీ చేసుకుంటే న్యాయపోరాటానికి సులభంగా ఉంటుందని సూచించినట్లు సమాచారం. ఈ ఏడాది జులైలో మేఘన తొలిసారిగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పెళ్లి సమయంలో తన కుటుంబం రూ.5 కోట్లు ఖర్చు చేసినప్పటికీ, అదనంగా మరో రూ.5 కోట్లు, కార్లు, ఆభరణాలు తీసుకురావాలని వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. గోవా పర్యటనలో పడవ నుంచి నీటిలోకి నెట్టేసి గతంలో ఆరోపించారు. దీంతో జోగి రమేశ్ సహా 11 మందిపై వరకట్న వేధింపులు, గృహ హింస, హత్యాయత్నం కింద కేసు నమోదైంది. అయితే, ఈ ఆరోపణలను జోగి రమేశ్ కుటుంబం ఖండించింది. ఇది కేవలం కుటుంబ వివాదమని, దానికి రాజకీయ రంగు పులుముతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కేసు లో ఇప్పటికే కొందరు నిందితులు ముందస్తు బెయిల్ పొందారు.

## కాకినాడ జిల్లాలో పులి సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



**కాకినాడ జిల్లా:** ప్రత్తిపాడు మండలం ధారపల్లి సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పులి సంచారంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. పులి కదలికలు, ప్రస్తుత పరిస్థితి, అటవీ శాఖ చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అటవీ సరిహద్దు గ్రామాల భద్రతకు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలపైనా ఆరా తీశారు. ఈ సమీక్షలో అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులి కదలికలపై అటవీ శాఖ, 'హనుమాన్' బృందాలు నిరంతర నిఘా కొనసాగించాలని పవన్ ఆదేశించారు. పులి జనావాస ప్రాంతాల్లోకి ప్రవేశించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, స్థానిక రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే, పులికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పవన్ సూచించారు.

## మంత్రి పదవి పోయాక.. మతి భ్రమించిందా?




**నెల్లూరు, సెప్టెంబర్ 10:** వైసీపీ ఆధ్వర్యంలో కొవ్వూరులో జరిగిన స్థానిక సంస్థల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, వైసీపీ నేత అనిల్ కుమార్ యాదవ్ వేమిరెడ్డిపై చేసిన వాఖ్యలపై కొవ్వూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఫైర్ అయ్యారు. 'ఎన్నో సార్లు వేమిరెడ్డి దగ్గరకి వచ్చి సాయం చెయ్యమని పొర్లు దండాలు పెట్టిన సంగతి మరచిపోయవా..? మినిస్టర్ పదవి పోయాక మతి భ్రమించిందా..? మంత్రిగా ఉన్న రెండేళ్ల కాలంలో నువ్వు ఎన్నో దందాలు చేశావు. వాటన్నింటికీ మా దగ్గర సాక్ష్యాలున్నాయి. మైనింగ్‌లో ఎంత దోచుకున్నావో.. అన్నీ బయటపెడతాం' అంటూ ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనిల్ యాదవ్ చేస్తున్న అసత్య ఆరోపణల వల్లే క్వార్జ్ వ్యాపారం నుంచి బయటికి వచ్చామని ప్రశాంతి రెడ్డి అన్నారు. 76 మంది క్వార్జ్ వ్యాపారుల దగ్గర నుంచి అనిల్ వందల కోట్లు దోచుకున్నాడని ప్రశాంతి ఆరోపించారు. అనిల్ అక్రమ వసూళ్లకి సంబంధించిన ఆధారాలని మీడియాకి చూపించారు. రూప్ కుమార్ ని ఢీ కొట్టే దమ్ము లేక వేమిరెడ్డిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. 'ఎన్నికల సమయంలో మా దగ్గర డబ్బులు తీసుకుని మమ్మల్నే విమర్శిస్తున్నావా.. నెల్లూరులో తంతే.. నరసరావుపేట లో పడ్డావ్.. అక్కడి నుంచి చెన్నై వెళ్ళావ్.. జగన్ నీకు ఇంతవరకు అడ్రెస్ కూడా ఇవ్వలేదు.. నిన్ను నమ్ముకున్న ఖలీల్‌ని డిప్యూటీ మేయర్ పదవికి రాజీనామా చేయించావు. మీ వల్ల ఆత్మహత్యకు పాల్పడిన ఓ కాంట్రాక్టర్‌ను మేము కాపాడాము. విమర్శలు చేసే ముందు మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోమ'ని ఎమ్మెల్యే హితవు పలికారు.

# ఇంద్రకీలాద్రిపై హరిత సిరులు - కాంక్రీట్ జంగిల్‌కు చెక్ - దసరా నాటికి కనకదుర్గమ్మ సన్నిధి సుందరీకరణ



**అమరావతి :** ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ సన్నిధి లో పచ్చదనం పరిమళించనుంది. ప్రస్తుతం కాంక్రీట్ జంగిల్‌గా మారిన ఆలయ పరిసరా లను అందమైన వృక్షాలు, మొక్కలతో తీర్చిదిద్దేం దుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ముఖ్యమ ంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రి సుందరీకరణ పట్టాలెక్కిస్తున్నారు. కనుమరుగైన పచ్చదనం : ప్రస్తుతం దుర్గమ్మ గుడితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో చల్లని నీడనిచ్చే ఒక్క చెట్టు కూడా లేదు. కనకదుర్గానగర్, జాతీయ రహదారి వెంట ఎక్కడా పచ్చదనం కనిపించడం లేదు. అభివృద్ధి పనుల్లో భాగంగా భవన నిర్మాణాలు చేపట్టడమే ఇందుకు ప్రధాన కారణం. ఇటీవల నిర్మించిన అన్నదానం, ప్రసాదం పోటు భవనాలు, పాత మహామం డపం, కనకదుర్గ పైవంతెన పనుల సమయంలో ఇక్కడున్న చాలా వృక్షాలను తొలగించారు. దీంతో ఆలయ పరిసరాలు పూర్తిగా కాంక్రీట్ జంగిల్‌ను తలపిస్తున్నాయి. కనీసం నీడ కూడా లేకపోవడంతో వేసవిలో రాజమార్గం గుండా నడిచే భక్తుల పాదాలు బొబ్బలెక్కుతున్నాయి. మళ్లీ హరిత శోభ : గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏడీసీ ఆధ్వర్యంలో బ్యూటిఫికేషన్ చేపట్టారు. అప్పటి ఈవో సూర్యకుమారి హయాంలో కనకదుర్గానగర్ వైపు కొండ పక్కన ఏటవాలు ప్రాంతంలో రకరకాల పూలమొక్కలు పెంచారు. కానీ, ఆ తర్వాత వాటిని ఎవరూ పట్టించుకోకపోవడంతో అవన్నీ కనుమరుగయ్యాయి. ఇంద్రకీలాద్రి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అప్పట్లో ఈ పనులు చేశారు. ఇప్పుడు మళ్లీ ఏడీసీ ఆధ్వర్యంలో పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏడీసీ చైర్‌పర్సన్, ఎండీ డి.లక్ష్మీపార్థసారథి బుధవారం ఆలయ పరిసరాలను స్వయంగా పరిశీలించారు. ఎక్కడెక్కడ పచ్చదనం పెంచవచ్చో ఈవోతో కలిసి పర్యవేక్షించారు. సుగంధ వృక్షాలు, ఔషధ మొక్కలతో : గతంలో ఇంద్రకీలాద్రిపై అంతటా సుగంధ వృక్షాలు, ఔషధ మొక్కలు పెంచాలని నిర్ణయించినా, అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు ఆ ఆలోచనను అమలు చేయనున్నారు. అన్ని ప్రధాన భవనాల వద్ద, కనకదుర్గానగర్‌లోని రాజమార్గం వెంట భారీగా వృక్షాలను పెంచాలని యోచిస్తున్నారు. దీనివల్ల భక్తులకు ఎండ కష్టాలు తీరడమే కాకుండా, ఆలయ పరిసరాలు అత్యంత ఆహ్లాదకరంగా మారనున్నాయి. దసరా నాటికి పూలమొక్కలతో ముస్తాబు : సుందరీకరణ పనుల్లో భాగంగా అక్టోబర్ 11న ప్రారంభమయ్యే దసరా వేడుకలపై అధికారులు ముందుగా దృష్టి పెట్టారు. ఉత్సవాల నాటికి ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు వెంట ఆకర్షణీయమైన పూలమొక్కలను ఏర్పాటు చేయనున్నారు. మెట్ల మార్గం, యాగశాల తదితర భక్తులు సందర్శించే ప్రాంతాలన్నింటినీ పూలమొక్కలతో సర్వాంగ సుందరంగా అలంకరించనున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక భావనతో పాటు ఆహ్లాదకర వాతావరణం దరిచేర్చేలా చర్యలు తీసుకుంటున్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..